క్లుప్తంగా

గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ‘ఆది’



వేములవాడ : రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి

ఇల్లంతకుంట: . సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. మండలంలోని వల్లంపట్లలో బుధవారం పోలీసులు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ... మెసేజ్‌ల ద్వారా వచ్చే ఓటీపీని ఓపెన్ చేయవద్దని సూచించారు. మండలంలో యువత గంజాయి తాగుతున్నారని, నెలరోజుల్లోనే మండలంలో ఎనిమిది మంది యువకులపై కేసులు నమోదు చేసుకున్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని సీఐ పేర్కొన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న అంజాగౌడ్

ముస్తాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం షరుతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేర్గు అంజాగౌడ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. అధికారులు సాంకేతిక కారణాలను చూపుతూ అర్హులైన రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, ఇప్పుడు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం సరికాదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయాధికారులతో వాటిని సరిచేసి, రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ షరతులు లేకుండా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సింగిల్ విండో డైరెక్టర్ యెల్ల గిరిధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి, బాల్‌రెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

వేములవాడఅర్బన్: మండలంలోని రుద్రవరం గ్రామంలోని మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, బైండ్లోళ్ల ఆటపాటలతో మహిళలు నెత్తిన బోనంతో పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సంఘం అధ్యక్షుడు మాదురి రాములు, మహేందర్, రమేశ్, రాజేంద్రప్రసాద్, కృష్ణహరి, నర్సయ్య పాల్గొన్నారు.

ఇల్లంతకుంట సెస్ ఏఈగా నగేశ్‌కుమార్

ఇల్లంతకుంట: మండల సెస్ ఏఈగా రంగు నగేశ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు వేములవాడ రూరల్ ఏఈగా పని చేస్తూ ఇల్లంతకుంట ఏఈగా బదిలీపై వచ్చారు . ఇక్కడ పనిచేసిన ఏఈ రాకేశ్‌రెడ్డి సిరిసిల్ల సెస్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఈ నగేష్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట కంప్యూటర్ అసిస్టెంట్ ఇక్బాల్ ఉన్నారు.

విద్యుత్ సమస్యలపై సమావేశం

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి గ్రామపంచాయతీలో విద్యుత్ సమస్యలపై మండల సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందాలంటే విద్యుత్ సాంక్షన్‌కు మండలకేంద్రంలోని సెస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైన్‌మెన్ మహేందర్, హెల్పర్ తిరుపతి, మాజీ ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రవి, రాకేశ్ పాల్గొన్నారు

గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమ సమీపంలో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా స్థానికులు గుర్తించి సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే తానే ద్విచక్రవాహనంపై నుంచి పడిపోయాడా? ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొందా అన్నది తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.

సురక్షిత ప్రయాణమే లక్ష్యం

- ఆర్టీసీలో ముగిసిన ప్రమాదరహిత వారోత్సవాలు
- పలువురు డ్రైవర్లకు సన్మానం, అవార్డులు అందజేత



ఆర్టీసీ డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ వీరప్రసాద్ (ఫైల్)

సిరిసిల్ల ఆర్టీసీ డిపో వివరాలు

ఆర్టీసీ బస్సులు	70 బస్సులు
రోజు ప్రయాణికులు	30 వేలు
రోజు కిలోమీటర్లు	29 వేలు
ఆదాయం	రూ.14 లక్షలు

వేములవాడ ఆర్టీసీ డిపో వివరాలు

ఆర్టీసీ బస్సులు	67 బస్సులు
రోజు ప్రయాణికులు	32 వేలు
రోజు కిలోమీటర్లు	28 వేలు
ఆదాయం	రూ.15లక్షలు

వేములవాడఅర్బన్: ఉదయం డ్యూటీకి వచ్చిననుంచి ఇంటికెళ్లే వరకు ఆర్టీసీ డ్రైవర్లు బాధ్యతతో పనిచేస్తారు. తన ప్రాణంతో పాటు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని బస్సులు నడిపిస్తారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ముందుచూపుతో జాగ్రత్తగా విధులు నిర్వహిస్తారు. ఆర్టీసీ అంటేనే ప్రజలకు నమ్మకం. సురక్షితంగా ఇంటికి చేరగలుగుతాం అనే ధీమా ప్రయాణికులకు కలుగుతుంది. అందుకు డ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఏడాదికోసారి ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదరహిత వారోత్సవాలు జరుపుతుంది. అందులో భాగంగా గతంలో జరిగిన ప్రమాదాలు, జాగ్రత్తలు, ప్రమాదరహిత డ్రైవర్లను అవార్డులతో పాటు సన్మానిస్తారు.

ఆరు రోజుల పాటు వారోత్సవాలు

వేములవాడ, సిరిసిల్ల ఆర్టీసీ డిపోల్లో ఆరురోజుల పాటు ప్రమాదరహిత వారోత్సవాలు నిర్వహించారు. అందులో డ్రైవర్లకు తగు సూచనలు, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. వేములవాడ ఆర్టీసీ డిపోలో గత ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండు ప్రమాదాలు, సిరిసిల్ల డిపో పరిధిలో ఒక్క ప్రమాదం జరిగినట్లు తెలిపారు. వేములవాడ ఆర్టీసీ డిపో నుంచి ప్రమాదరహిత డ్రైవర్లు వెంకటస్వామి, మురళీధర్, రత్నాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించి అవార్డులు అదించారు. సిరిసిల్ల డిపో నుంచి గణపతి 31 ఏళ్ల సర్వీసు, మోహన్ 29 ఏళ్ల సర్వీస్, బాలాజీ 27 ఏళ్ల సర్వీస్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బస్సులు నడపడంతో వారికి ఈ ప్రమాదరహిత అవార్డులు అందించి ఘనంగా సన్మానించారు.

21 ఏళ్లుగా పనిచేస్తున్నా



21 ఏళ్లుగా బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నా. ఎన్ని సమస్యలున్నా ఆలోచించకుండా బస్సు డ్రైవింగ్ చేస్తున్నా ఇన్నిరోజుల్లో ఒక్క ప్రమాదం జరగకుండా విధుల నిర్వహించా. ఆరు అవార్డులు అందుకున్నా.

– వెంకటస్వామి, ఆర్టీసీ డ్రైవర్, వేములవాడ

ఇప్పటివరకు పది అవార్డులు



నేను 19 ఏళ్లుగా ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నా. ఇప్పటివరకు ఒక్క ప్రమాదం జరగకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నా. డ్యూటీకి వచ్చానంటే బాధ్యతతో పనిచేస్తా. ఇప్పటివరకు పది అవార్డులు అందుకున్నా.

– జిందం మురళి, ఆర్టీసీ డ్రైవర్, వేములవాడ

ఆర్టీసీ అంటేనే నమ్మకం



ఆర్టీసీ బస్సులంటేనే ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణమని ప్రజల నమ్మకం. నేను 19 ఏళ్లుగా బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నా. ఎంతో బాధ్యతగా వారిని గమ్యస్థానాలకు చేరుస్తున్నా. ఇప్పటివరకు ఎనిమిది అవార్డులు అందజేశారు.

– రత్నాకర్‌రెడ్డి, ఆర్టీసీ డ్రైవర్, వేములవాడ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఎల్లారెడ్డిపేట: గుండారంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



బోయినపల్లి: తడగొండలో..

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తంచేస్తూ మండలంలోని రాచర్ల గుండారంలో రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాజేందర్, శ్రీనివాసచారి, గుండాడి రాంరెడ్డి, రాజునాయక్, రాధా, బండారి బాల్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

బోయినపల్లి: రెండో విడతలో రూ.1.50 లక్షలలోపు రైతుల పంట రుణాలు మాఫీ చేయడాన్ని హర్షిస్తూ చేస్తూ మండలంలోని తడగొండ, అనంతపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు సింగరి కేశవరెడ్డి, ఎండీ.హుస్సేన్, జాగీరు వెంకటేశ్, దయ్యాల రాజశేఖర్, గుడి శ్రీనివాసరెడ్డి, కట్ట బాబు, ముదాం శ్రీనివాస్, కొండ శంకరయ్య, ఎండీ. రఫీ, తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: మండలం కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలశాఖ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, నాయకులు రాజు, విఠల్, అజాం, మల్లేశం, దేవరాజు, రాజం, రమేశ్, రాజనర్సు, బాలయ్య, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోదుపు అలవాటు చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వేణు

ఇల్లంతకుంట : గ్రామీణ ప్రాంత ప్రజలు పొదుపు అలవాటు చేసుకోవాలని జిల్లా తపాలా శాఖ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ జి. వేణు అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండలం వెల్జిపురంలో తపాలా శాఖ అందించే వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ , గ్రామ మాజీ సర్పంచ్ ఉడుతల వెంకటేశం, తపాలా శాఖ మెయిల్ ఓవర్సీర్ సాయిరాం , వేల్జిపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సంజీవ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతోనే గుర్తింపు

సిరిసిల్లక్రైం: విధి నిర్వహణలో సేవాభావంతోనే నిరంతర గుర్తింపు ఉంటుందని నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. బుధవారం నెహ్రూనగర్ హైస్కూల్‌లో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు ద్యావనపెల్లి పరమేశ్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, హెచ్‌ఎం నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, భారతి, సలావుద్దీన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రహదారిపై పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైనా పత్రాలులేని 25 ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసునమోదు చేశారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ.. మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకెళ్లడం ఖాయమన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఏఎస్సై కిషన్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

వీర్నపల్లి: మండలకేంద్రంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సామల్ల సతీశ్ కు రూ.42 వేలు, యాస వనజకు రూ.18 వేల, కముటం చంద్రశేఖర్‌కు రూ.18వేలు, బోడ ప్రవీణ్‌కు రూ.18,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రవి, కముటం నాగరాజు,గంగదారి రాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



సమావేశమైన తాజా, మాజీ సర్పంచులు

సిరిసిల్ల అర్బన్: ప్రభుత్వం అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తాజా మాజీ సర్పంచుల జేఏసీ నాయకులు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో తాజా మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా నాయకుల సమావేశం అక్కనపెల్లి కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను ముందుగా విడుదలచేసి అనంతరం స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. లేపోతే 2న సెక్రటేరియట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గణప శివజ్యోతి, దుమ్మ అంజయ్య, చెన్నమనేని వంశీకృష్ణ, పూరెడి రాంరెడ్డి, చల్ల నారయణ, వలకొండ వేణుగోపాల రావు, కోల నర్సయ్య, బూర్గుల నందయ్య, శ్రీనివాస్, బాలమల్లు, మనోహర్, కేశవరావు, ఎల్లం, సంతోష్ రెడ్డి, రవీందర్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ట్రాక్టర్ కేజీవీల్స్‌ను ఎత్తుకెళ్లిన దొంగలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన ముత్యాల కృష్ణారెడ్డి అనే రైతుకు చెందిన ట్రాక్టర్ కేజీవీల్స్‌ను మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. రాత్రి ట్రాక్టర్ కేజీవీల్స్‌ను ఎల్లమ్మ గుడి సమీపంలో ఉంచాడు. బుధవారం ఉదయం సదరు రైతు పొలం వద్దకు వెళ్లి చూసేసరికి ఒక కేజీవీల్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీనిపై కృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గంజాయి రహిత సమాజమే లక్ష్యం

రుద్రంగి: గంజాయి రహిత సమాజమే లక్ష్యమని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎస్సై సిరిసిల్ల అశోక్‌తో కలిసి కిట్స్‌తో గంజాయి సేవించారనే అనుమానితులకు పరీక్షలు నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చదువు, ఆటలపై దృష్టిసారించాలన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రైతులకు అవగాహన

ముస్తాబాద్: మండలంలోని గూడెంలో రైతులకు సస్యరక్షణ చర్యలపై బుధవారం అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల ద్వారా ఆరోగ్యవంతమైన పంటల ఉత్పత్తులు జరుగుతాయని ఏరియా మేనేజర్ మహిపాల్ పేర్కొన్నారు. వరిలో మొగిపురుగు, అగ్గితెగులు నివారణకు క్లోరోఫిల్ ఆర్గానిక్స్ సత్ఫలితాలు ఇస్తాయన్నారు. బొప్ప వెంకటరమణ, శంకర్, కిషన్, రైతులు పాల్గొన్నారు.

లీగల్‌సెల్ అధ్యక్షుడికి సన్మానం

ఎల్లారెడ్డిపేట: రాష్ట్ర లీగల్‌సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్‌ను జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్‌చంద్ర, వైస్‌ప్రెసిడెంట్ కొండాపురం వెంకట్ రెడ్డి, కన్వీనర్ పుప్పాల భానుకృష్ణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.

మూడు ఇసుక లారీలు పట్టివేత

ఎల్లారెడ్డిపేట: అనుమతులు లేకుండా ఇ సుక తరలిస్తున్న మూడు లారీలను ఎల్లారెడ్డిపేట ఎ స్సై రమాకాంత్ బుధవారం తెల్లవారు జామున ప ట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాలు. ఇసుక తరలిస్తున్న మూడు లారీలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని కాజీపూర్ వాగులోంచి ఇసుకను అక్రమంగా నింపుకొని కామారెడ్డికి తరలిస్తున్నట్లు తెలిసింది. లారీ ఓనర్లు, డ్రైవర్లు గుండవేన స్వామి, గుండవేన నగేశ్, రెండో లారీ ఓనర్ దూల వెంకటేశ్, మూడో లారీ ఓనర్ పల్లపు కుమార్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తర లించారు.

విద్యార్థులకు తప్పిన ఇబ్బంది

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపునీరు నిలవ్వడంతో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విషయం తెలుసుకున్న ప్రత్యేకాధికారి, తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు మొరం పోయించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి రెండు పాఠశాలల ఆవరణలో మొరం పోయించారు.

బావిలో పడిన శునకం



కోనరావుపేట: ప్రమాదవశాత్తు ఓ శునకం మంచినీటిలో బావిలో పడింది. వివరాల్లోకి వెళ్తే... మండంలోని మంగళ్లపల్లి గ్రామంలో బుధవారం ఉదయం మంచినీటి బావిలో శునకం పడింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఉదయం నుంచి కుక్కను బయటకు తీసే ప్రయత్నం చేయగా రాలేదు. దీంతో వేములవాడలోని ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా వారి చేరుకొని కుక్కను బయటకు తీశారు. వేములవాడ ఫైర్ స్టేషన్ అధికారి రాజేశ్వర్, సిబ్బంది.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి



వేములవాడ రూరల్ : వట్టెంలలో అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ రూరల్ : సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. మండలంలోని వట్టెంలలో చేపట్టిన మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సామాజిక అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్‌ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీటీం, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు మద్యంతాగి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవాభావం అభినందనీయం

వేములవాడ: మై వేములవాడ చారిటబుల్ ట్రస్ గత 1192 రోజులుగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేశ్ 54వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు 420 ఫార్మెటివ్ అసైన్‌మెంట్ బుక్స్, పెన్నులను ఆమె పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు నగుబోతు రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, నక్క వేణు, పాలాస రాజేందర్, శ్రీనివాస్, గొండ ప్రసాద్, నక్క అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

చందుర్తి: మల్యాల మండలం కొత్తపేట గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి విచారణ చేపట్టారు. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం ... గ్రామానికి చెందిన కుంటాల ప్రవీణ్‌ను ఇదే గ్రామానికి చెందిన పిట్టల ప్రసాద్, పిట్టల స్వామి వ్యవసాయ భూమి హద్దుల వివాదంలో కులం పేరుతో దూషించారని ఈనెల 27న ఫిర్యాదు చేశారు. కాగా దీనిపై ఏఎస్పీ విచారణ చేపట్టారు. మల్యాలకు చెందిన రొండి బాలవ్వను ఇదే గ్రామానికి పల్లికొండ లక్ష్మీ, వికాస్ భూవివాదంలో కులంపేరుతో దూషించారన్న ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీకాంత్ ఉన్నారు.

కళాకారుల జీతాల పెంపుపై హర్షం



మాట్లాడుతున్న ఎడమల శ్రీధర్ రెడ్డి

సిరిసిల్లఅర్బన్: తెలంగాణ సాంస్కృతిక కళాకారుల జీతాలు పెంచిన సందర్భంగ ప్రభుత్వానికి జిల్లా సాంస్కృతిక కళాకారుల అధ్యక్షుడు ఎడమల శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో కళాకారులతో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి రూ.24,514 జీతాన్ని ఇచ్చి గౌరవించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలను 30 శాతం పెంచి రూ.31,868 జీతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సాంస్కృతిక కళాకారులు శ్రీరాముల రామచంద్రం, ఆకునూరి దేవయ్య, గడ్డం దేవయ్య, శ్రీనివాస్, పొత్తూరు రాజు, జాన్సీ, సంజీవ్, శ్రీలత, శిరీష, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేసే వరకు పోరాడాలి



మాట్లాడుతున్న గోపి

ఎల్లారెడ్డిపేట: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, తగిన గుణపాఠం చెప్పాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, కంచర్ల పర్శరాములు, కోనేటి సాయిలు, బందారపు లక్ష్మారెడ్డి, మంతుర్తి శ్రీను, చందుపట్ల లక్ష్మారెడ్డి, నంది నరేష్, బొమ్మడి స్వామి, జితేందర్ రెడ్డి రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌకధరల దుకాణం తనిఖీ



ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరు చౌకధరల దుకాణాన్ని బుధవారం జిల్లా విజిలెన్స్ డీఎస్పీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న బియ్యం నిల్వలు, రికార్డులు పరిశీలించారు. విజిలెన్స్ డిప్యూటీ తహసీల్దార్ దినేశ్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ నవీన్ పాల్గొన్నారు.

నేషనల్ కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ



హృతిక్‌గౌడ్

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని మండేపల్లికి చెందిన మెరుపుల హృతిక్‌గౌడ్ నేషనల్ కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటాడు. జూలై 24 నుంచి 28 వరకు గోవాలో జరిగిన ఆలిండియా నేషనల్ కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకంతోపాటు చాంపియన్‌ట్రోఫీ గెలుచుకున్నారు. హృతిక్‌కు గ్రామస్తులు మెరుపుల వెంకటనర్సయ్య, సత్తయ్య, శ్రీనివాస్, దేవయ్య, కార్తీక్, ఈశ్వర్, వెంకటేశ్ అభినందనలు తెలిపారు.

మూఢ నమ్మకాలను వీడాలి



రుద్రంగి: అడ్డబోర్ తండాలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

రుద్రంగి: మండలం అడ్డబోర్ తండా గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్‌ఐ నవీన్ అన్నారు. మూఢ నమ్మకాలను వీడాలని, అంటరానితనం, తదితర అంశాలపై గ్రామస్తులకు వివరించారు. గ్రామ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని మొర్రాపూర్‌లో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీలకు భంగం కలిగించే పనులు చేయవద్దన్నారు. దళితులు, గిరిజనుల హక్కులను వివరించారు. ఆర్‌ఐ రఘు, ఏఈ ఇనాయతుల్లా, ఎస్సీ సంక్షేమాధికారి కరుణాకర్, మాజీ సర్పంచ్ దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని గర్జన్‌పల్లిలో తహసీల్దార్ ఎలుసాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రవీన్, కార్యదర్శి వెంకటేశ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.